# 22nd NTR Vardhanthi Celebrated in Dravidian University

18.01.2018

నందమూరి తారకరామారావు 22వ వర్ధంతి సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ఎన్.టి.ఆర్ విగ్రహానికి ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర్శిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ.... స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తెలుగు చలనచిత్రాల్లో అనేక పాత్రల్లో నటించి కోట్లాది మంది అభిమానులను సొంత చేసుకున్నారన్నారు. అదేవిధంగా 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి 1983లో ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారన్నారు. అప్పట్నుంచి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. దీంతో పాటు ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కుప్పంలో నెలకొల్పిన ద్రావిడ విశ్వవిద్యాలయం ఆయన దార్శనికతకు మచ్చుతునకలన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి, చదివే ప్రతి ఒక్క విద్యార్థి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.పెంచులయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





